# కేసీఆర్‌కు పలువురి పరామర్శ



కేసీఆర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్‌రావు

హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు నేతలు పరామర్శించారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని, కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు దవాఖానకు వెళ్లి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**- కార్పొరేషన్/పెద్దపల్లి, డిసెంబర్ 14**



పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని



మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



కోలేటి దామోదర్

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి



హైదరాబాద్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు

- **పార్టీకి ఆటుపోట్లు సహజం**
- **ప్రజల మద్దతుతో గులాబీ జెండాను ఎగురవేయాలి**
- **రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**
- **హైదరాబాద్‌లో ఈశ్వర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు, నాయకులు**

ధర్మారం,డిసెంబర్14: కొన్నిసార్లు అటుపోట్లు సహజమని..అన్నింటిని అధిగమించి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం ధర్మారం మండలంలోని బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు, ప్యాక్స్ చైర్మన్లు, పలువురు నాయకులు హైదరాబాద్‌లోని కొప్పుల నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై వారితో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులు పడ్డా రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి నడిచానని చెప్పారు. ప్రజల మద్దతుతో వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్‌గా, రాష్ట్ర మంత్రి హోదాలో పని చేసిన సమయంలో తాము పార్టీ పరంగా ఎన్నో పదవులు చేపట్టానని గుర్తు చేశారు. కష్టకాలంలోనూ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. కాగా ఆయన్ను కలిసిన నాయకులు ధైర్యంగా మీ వెంటే నడుస్తామని ముక్త కంఠంతో తేల్చిచెప్పారు. తనను కలిసిన వారందరికి ఈశ్వర్ అభినందనలు తెలిపారు. మండలంలోని పార్టీ మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ధైర్యంగా నిలబడి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలను సైతం ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని విజ్ఞప్తిచేశారు. గతంలో మాదిరిగానే తాను అండగా నిలుస్తానని చెప్పారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈశ్వర్‌ను కలిసిన వారిలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పూస్కూరు జితేందర్‌రావు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సూరమల్ల శ్రీనివాస్, దాడి సదయ్య, మోతె సుజాత కనకయ్య, భూక్యా సరితా శ్రీనివాస్, బెల్లాల రోజారాణి. లక్ష్మణ ప్రసాద్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు ఎగ్గెల స్వామి, పత్తిపాక ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ఎన్‌ఆర్‌ఐ ద్యాగేటి ఉదయ్ యాదవ్, నాయకులు బద్దం రవీందర్‌రెడ్డి, యాళ్ల జగదీష్‌రెడ్డి, మెన్నేని వెంకటేశ్వర్‌రావు, ఆవుల వేణు, పెరుమాండ్ల ప్రసాద్, కోయెడ రవీందర్ ఉన్నారు.

# కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండ

- **పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**
- **బాధిత కుటుంబానికి రూ. 2లక్షల బీమా చెక్కు అందజేత**

మంథని, డిసెంబర్ 14: కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ భరోసానిచ్చారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కడుపులో పెట్టి కాపాడుకుంటామని చెప్పారు. రామగిరి మండలం చందనాపూర్‌కు చెందిన గాండ్ల కిరణ్ అనే బీఆర్‌ఎస్ కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయనకు పార్టీ తరపున మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును గురువారం ఆయన తండ్రి చంద్రయ్యకు మంథనిలోని రాజగృహలో అందజేశారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కార్యకర్తల సంక్షేమం కోసం బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. కార్యకర్తల కష్టాలు, సంతోషాలను పంచుకుంటూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లేపల్లి రవి, కొండ శ్రీను, శీలం ఓదెలు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న పుట్ట మధూకర్



పెద్దపల్లి : దివ్యాంగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

## దివ్యాంగులతో సరదాగా..

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దివ్యాంగులతో కాసేపు క్యారం ఆడి సరదాగా గడిపారు. వారి సమస్యలను తెలుసుకున్నారు.

**- పెద్దపల్లి, డిసెంబర్14**

# గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యలోనే



నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు

- **దీటైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యల్లో పాలుపంచుకుందాం**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**
- **బీఆర్‌ఎస్ నేత చల్మెడ లక్ష్మీనర్సింహారావు**

వేములవాడ, డిసెంబర్ 14: 'గెలిచినా ఓడినా ప్రజల మధ్యలోనే ఉంటా. ఆపదొస్తే ఆదుకుంటా. కష్టాల్లో తోడుంటా. దీటైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యల్లో పాలుపంచుకుందాం' అని వేములవాడ బీఆర్‌ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు భరోసానిచ్చారు. గురువారం వేములవాడలోని ఆయన నివాసంలో నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా, హాజరై మాట్లాడారు. ప్రజా జీవితంలో గెలుపోటములు సహజమేనని, నా కోసం అహర్నిశలూ పనిచేసిన కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. దీటైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యల్లో ఎప్పటికప్పుడు పాలుపంచుకొని ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉందామని పిలుపునిచ్చారు. పదమూడేండ్లుగా రాష్ట్ర సాధనే ధ్యేయంగా కొట్లాడి తెచ్చిన నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన మనమందరం మళ్లీ ప్రజల పక్షాన పని చేద్దామన్నారు. గెలుపోటములతో పనిలేదని వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. మాదంతా బీఆర్‌ఎస్ కుటుంబమని, ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించడంలో కీలకంగా వ్యవహరిస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటుదామని చెప్పారు. పార్టీ కోసం నిజాయితీగా పని చేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని, వెన్నుపోటు దారులు ఎవరైనా ఉంటే వారితోనే ప్రమాదమని చెప్పారు. సమావేశంలో జడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు, ఎంపీపీలు బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, గంగం స్వరూపారాణి, రేవతి, జడ్పీటీసీలు మ్యాకల రవి, గట్ల మీనయ్య, నాగం భూమయ్య, పార్టీ సీనియర్ నాయకులు లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, తీగల రవీందర్ గౌడ్, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్ రావు, ఆకుల దేవరాజు, పొన్నాల శ్రీనివాసరావు, ఆకుల గంగరాజం, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, గంగ ప్రసాద్, సత్తిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు సల్మాన్ రెడ్డి, రామ్మోహన్ రావు, కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేములవాడలో హాజరైన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు నాయకులు